క్లుప్తంగా

అయ్యప్ప ఆలయంలో ఘనంగా గోపూజ



గోపూజలో పాల్గొన్న భక్తులు

ధర్మారం: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం ఆవరణలో బుధవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి బీవీ నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు తాటిపెల్లి ఈశ్వర్, ఆలయ పూజారి బీవీ నర్సింగరావు భక్తులు పాల్గొన్నారు.

సాంబ శివాలయంలో హోమం

సుల్తానాబాద్: పట్టణంలోని సాంబశివాలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు హోమం నిర్వహించారు. బుధవారం నవధాన్యాలతో పాటు హవనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను పూజారి రమేశ్ అందజేశారు. విజయదశమి సందర్భంగా గురువారం జమ్మి చెట్టు వద్ద ఆయుధ పూజ నిర్వహించనున్నట్లు పూజారులు వడ్లకొండ మహేశ్, రమేశ్, శ్రవణ్ కుమార్, రమేశ్‌శర్మ తెలిపారు.

విద్యార్థికి అభినందనలు

సుల్తానాబాద్: ఇంటర్ డే స్కాలర్ కూడా మెడికల్ ఎంబీబీఎస్ సీటు సాధించవచ్చని శ్రీవాణి కళాశాలల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక్ అన్నారు. వరంగల్ ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన శ్రీవాణి కళాశాల విద్యార్థిని లిమ్రా సానియాను బుధవారం కళాశాలలో అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపకులు ఉన్నారు.

ఎల్ఐసీ యూనియన్ ఆవిర్భావ వేడుకలు



వేడుకల్లో ఎల్ఐసీ యూనియన్ నాయకులు

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ఎల్ఐసీ కార్యాలయంలో బుధవారం ఎల్ఐసీ ఏజెంట్ల సమైక్య ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ ఆర్థిక కార్యదర్శి అంబాల బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఏజెంట్ల హక్కుల కోసం యూనియన్ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో శాఖ కార్యనిర్వహణాధికారి గోపతి మల్లేశ్, జోనల్, డివిజన్, బ్రాంచ్ ఐసీయూ నాయకులు ఆకుల సురేశ్, జేవీ రమణారావు, చింతల శ్రీనివాస్, గుడికందుల రవి, పోలె రాజు, చింతం శ్రీనివాస్, కొండపాక శ్రీధర్, వి.తిరుపతిరెడ్డి, బోళ్ల చంద్రశేఖర్, వై.శివప్రసాద్, పి.నగేష్, కొల్లూరి మహేశ్, బత్తుల మహేశ్, కట్ట శ్రీనివాస్, సత్యనారాయణ, రవికాంత్, శ్రవణ్, దుర్గరావు, యాకూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందన



అభినందన పత్రం ఇస్తున్న ఫౌండేషన్ సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ కుమారస్వామి నగర్‌కు చెందిన కుమార్ అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందాడు. అతడి నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానం చేయగా ఎల్వీప్రసాద్ ఐబ్యాంక్‌కు తరలించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నేత్రదాత సంస్మరణ సభ నిర్వహించారు. ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. నేత్ర, శరీర, అవయవదానాలపై అవగాహన కల్పించారు. ఫౌండేషన్ సభ్యులు, నేత్రదాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్లపై ఉన్న పశువులు.. గోశాలకు తరలింపు

కోల్‌సిటీ: రోడ్లపై తిరుగుతున్న పశువులను సంజయ్ గాంధీనగర్ గోశాలకు తరలించినట్లు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ తెలిపారు. రోడ్లపై పశువులు తిరగకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువుల యజమానులు నగరపాలక సంస్థ కార్యాలయంలో రూ.4వేల అపరాధ రుసుంతోపాటు గోశాల నిర్వాహకులకు నిర్వహణ చార్జీలు రోజుకు రూ.200 చొప్పున చెల్లించి, పశువులను తీసుకుపోవాలన్నారు.

స్వర్ణ శోభితం..





సుల్తానాబాద్: సాయం సంధ్యాసమయం ఒకవైపు.. చల్లటి గాలులు మరోవైపు. పెద్ద ఎత్తున వర్షం వచ్చేలా ఆకాశంలో సంకేతం ఇస్తున్నట్లుగా కమ్ముకున్న మేఘాలు మరోవైపు.. కాగా సుల్తానాబాద్‌లో సాయంకాలం ఒక్కసారిగా ఆకాశంలో అద్భుతాలు కనిపించాయి. తూర్పున రెండు ఇంద్రధనస్సులు అద్దం పట్టేలా మిలమిల మెరవగా.. పడమరన స్వర్ణ శోభితంలా ఆకాశం ఆవిష్కృతమైంది. ఈ రెండు అద్భుతమైన దృశ్యాలను సుల్తానాబాద్ ప్రజలు చూసి ఆనందించారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి



పూజల్లో ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: దుర్గామాత కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించారు. మండలంలోని పలు గ్రామాల్లోని దుర్గామాత మండపాల్లో ఆయన ప్రత్యేకపూజలు చేశారు. నాయకులు సారయ్యగౌడ్, రామిడి తిరుపతిరెడ్డి, సబ్బని రాజమల్లు, గాజనవేన సదయ్య యాదవ్, జిన్న రాంచంద్రారెడ్డి, మాదాసు సతీశ్, ఆరెల్లి రమేశ్, మౌనిక రెడ్డి, బాజీపటేల్, పాల రాజేశం పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు..

సుల్తానాబాద్: మున్సిపల్ కార్మికులు ప్రమాదాల బారినపడకుండా రేడియం అప్రాన్లు, రేయిన్ కోట్లను ఎమ్మెల్యే విజయరమణారావు మున్సిపల్ కార్యాలయం ఎదుట అందజేశారు. కమిషనర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం



గోదావరిఖని: శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆర్జీ–1 ఏరియాలోని జీడీకే–1, 3వ గనిపై బుధవారం ఘనంగా చండీహోమం నిర్వహించారు. పూజల్లో ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, ఏజెంట్ రమేశ్, పర్సనల్ మేనేజర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న మంథని సీఐ బి.రాజుగౌడ్

రామగిరి: యువత, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మంథని సీఐ బొల్లపల్లి రాజుగౌడ్ సూచించారు. మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వీటీసీ శిక్షణ కేంద్రంలో బుధవారం సైబర్ నేరాలు, సైబర్ భద్రతపై జాగృతి దివస్ అనే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలను నివారించడమే పోలీసుల లక్ష్యమన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైబర్ జాగృతి దివస్ కార్యక్రమం ద్వారా సైబర్ భద్రతతోపాటు, సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శిక్షణ ట్రైనర్స్ సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏరియాలో సగానికి తగ్గిన బొగ్గు ఉత్పత్తి



జీఎం వెంకటయ్య

గోదావరిఖని: భారీ వర్షాల మూలంగా ఏరియాలో ఉత్పత్తి భారీగా తగ్గినట్లు ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో 8.30లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.27లక్షల టన్నులు మాత్రమే సాధించి నిర్దేశిత లక్ష్యాల్లో 52శాతం మాత్రమే సాధించిందన్నారు. ఓబీ తొలగింపులో 39లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 35లక్షల క్యూబిక్ మీటర్ల తీసి లక్ష్యాల్లో 92శాతం సాధించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ చివరినాటికి 33.96లక్షల టన్నుల లక్ష్యానికి గాను 37.27లక్షల బొగ్గు ఉత్పత్తి సాధించి నిర్దేశిత లక్షసాధనలో 110శాతంలో నిలిచినట్లు వెల్లడించారు. సెప్టెంబర్‌లో భారీ వర్షాల కారణంగా ఉత్పత్తి లక్ష్యాలకు తీవ్రమైన అంతరాయం కలిగిందన్నారు. లక్ష్యాల సాధనలో కొంతమేర వెనుకబడి ఉన్నప్పటికీ సింగరేణివ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే సాధించేందుకు కృషి చేయాలని జీఎం కోరారు. ఉద్యోగులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

5న వైద్యశిబిరం

గోదావరిఖని: గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో 5న సూపర్‌స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఒమెగా ఆసుపత్రికి చెందిన న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ వైద్యులు రానున్నట్లు పేర్కొంది. సింగరేణి ఎగ్జిక్యూటివ్‌లు, ఉద్యోగులు, వారిపై ఆధారపడినవారు, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ, సీపీఆర్ఎంఎస్ ఈ కార్డుహోల్డర్లు వైద్య శిబిరానికి అర్హులని వివరించారు.



ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌తో కర్రసాము చేస్తున్న అకాడ నిర్వాహకుడు నాగరాజు

ప్రాచీన కళ అకాడ

జ్యోతినగర్: గోదావరిఖని ప్రాంతంలో అకాడకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో ప్రజాప్రతినిధిగా కొనసాగిన మాలెం మల్లేశం అకాడ మల్లేశంగా సుపరిచితులు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన కంది నాగరాజు దసరా సందర్భంగా నిర్వహించే అకాడ ప్రదర్శనకు ఈ ప్రాంతంలోని యువతకు శిక్షణ అందిస్తున్నారు.

కర్రసాము అంటే..

ప్రస్తుతం కరాటే నేర్చుకుంటున్నారు గానీ గతంలో యుద్ధాలు జరిగినపుడు కర్రసాము, కత్తిసాము, బల్లెంలతో యుద్ధాలు చేసేవారు. వీరికి అత్యుత్తమ గురువులతో శిక్షణ కూడా అందించేవారు. తెలంగాణలో కర్రసాము, తమిళనాడులో సిలంబమ్, కర్ణాటకలో దొన్నె వరుస అని అంటారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో కూడా కర్రసాము క్రీడ ఉండటంతో ప్రభుత్వాలు కూడా కర్రసామును ప్రోత్సహిస్తుందనడానికి నిదర్శనం.

ఆరు రకాలు..

సింగిల్ కర్ర సాము, డబుల్ కర్ర సాము, స్వార్డ్, బల్లెం, సురులు, ఫైట్.. ఇలా రకాలుగా కర్రసాములో శిక్షణ అందిస్తున్నారు.

ఆర్జీ–3లో 70శాతం బొగ్గు ఉత్పత్తి



ఆర్జీ–3 జీఎం సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ–3లో సెప్టెంబర్‌లో 70 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు బుధవారం జీఎం నరేంద్ర సుధాకర్‌రావు తెలిపారు. ఆర్జీ–3లో నిర్దేశించిన 4.40 లక్షల టన్నులకు గాను 3.10 లక్షల టన్నులు అనగా 70శాతం బొగ్గు ఉత్పత్తి, నిర్దేశించిన ఓబీ మట్టి వెలికితీత 9.50 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 14.06 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 148 శాతం మట్టి వెలికితీశామని, 4.14 లక్షల టన్నుల బొగ్గురవాణా చేసినట్లు పేర్కొన్నారు. గనుల వారీగా ఓసీపీ–1వ గనికి నిర్దేశించిన 2.40లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.20 లక్షల టన్నులు అనగా 50శాతం, ఓసీపీ–2 గనికి నిర్దేశించిన 2లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.90 లక్షల టన్నులు అనగా 95శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు వెల్లడించారు. ఉత్పత్తికి కృషి చేసిన ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్‌లో కూడ లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని కోరారు. సింగరేణీయులకు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీఏ గనిలో..



ఏపీఏ జీఎం నాగేశ్వరరావు

ఏపీఏ గనిలో సెప్టెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి వివరాలను బుధవారం ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు వెల్లడించారు. సెప్టెంబర్‌లో నిర్దేశించిన 1.60లక్షల టన్నులకు గాను 0.15 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు. సింగరేణీయులకు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా గ్రంథాలయానికి కంప్యూటర్లు అందజేత



పెద్దపల్లిరూరల్: జిల్లా గ్రంథాలయానికి బుధవారం లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రెండు కంప్యూటర్లు అందజేశారు. లయన్స్‌క్లబ్ చైర్మన్ రేకులపల్లి శశాంక తన పుట్టిన రోజు సందర్భంగా గ్రంథాలయానికి కంప్యూటర్లు బహూకరించారు. నాయకులు వెంకటేశ్వర్లు, జైపాల్‌రెడ్డి, రాజగోపాల్, సత్యనారాయణ, రమేశ్, సాయిలు, రాంరెడ్డి, మూర్తి, దుబాసి కుమార్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్‌తో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మూలసాల పంచాయతీ కారోబార్ (మాజీ సర్పంచ్ భర్త) మామిడి కొమురయ్యకు గాయాలయ్యాయి. పెద్దపల్లిరూరల్ ఎస్సై మల్లేశ్ వివరాల ప్రకారం కొమురయ్య పెద్దపల్లి నుంచి మూలసాలకు బైక్‌పై వెళ్తుండగా రంగంపల్లి వద్ద కరీంనగర్ నుంచి పెద్దపల్లికి వస్తున్న కారు ఢీకొంది. గాయాలపాలైన అతడిని ఆసుపత్రికి తరలించేందుకు 108 వాహనానికి సమాచారం అందించారు. ఈలోగా అటుగా మంథని వైపు వెళ్తున్న మంత్రి శ్రీధర్‌బాబు ప్రమాదస్థలం వద్ద గుమిగూడిన జనాన్ని చూసి ఆగారు. విషయం తెలుసుకుని వెంటనే కొమురయ్యను ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్‌కు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించేలా చూడాలని ఆదేశించారు.

దసరా ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: మండల ప్రజలు దసరా ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కాల్వశ్రీరాంపూర్ ఎస్సై వెంకటేశ్ కోరారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే పీడీ యాక్టుతోపాటు రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఊరేగింపులు, శమీ పూజ కార్యక్రమాల్లో తోపులాటలు లేకుండా సోదరభావంతో మెలగాలన్నారు. సీసీ కెమెరాలు, వీడియో రికార్డుల ద్వారా దసరా ఉత్సవాలను పరిశీలిస్తామన్నారు. ఆయా గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

ఓదెల: మండలంలో దసరా పండుగను గురువారం ప్రశాంతంగా జరుపుకోవాలని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ పేర్కొన్నారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రివేళల్లో రోడ్లవెంట బహిరంగంగా మద్యం సేవించరాదని, ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలని కోరారు.

కాల్వశ్రీరాంపూర్‌లో చిరుజల్లులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలో బుధవారం చిరుజల్లు కురిసింది. కారుమబ్బులతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి పంట గుంజర దశలో ఉందని మళ్లీ వర్షం కురిస్తే పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

బల్దియా వాహనాలు శుభ్రం



వాహనాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛభారత్ మిషన్ ఆస్తుల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాలకు అవసరమైన మరమ్మతు చేయించి వాటిని శుభ్రం చేశారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధుకర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ప్రాథమిక హక్కులను హరిస్తున్నారు



నివాళి అర్పిస్తున్న నాయకులు

జ్యోతినగర్: కార్మికుల ప్రాథమిక హక్కులను సైతం యాజమాన్యాలు హరిస్తున్నాయని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేశ్, టీయూఐసీ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ అన్నారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లో కార్మికోద్యమ నేత కుమారస్వామి వర్ధంతి సభలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సింగరేణిలో ఆనాడు యాజమాన్యం కార్మికులను వెట్టి చాకిరీ పనులు చేపిస్తూ కట్టు బానిసలుగా చూసే యాజమాన్యాలకు వ్యతిరేకంగా బొగ్గు గని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నడిపిన నిజమైన కమ్యూనిస్టు కార్మిక నేత కుమారస్వామి అని కొనియాడారు. దసరా సెలవులు మార్చే అవకాశమున్నప్పటికీ యాజమాన్యం ఆ విధమైన చర్యలు తీసుకోలేదని, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు చిత్తశుద్ధితో పోరాటాలు నిర్వహించాలని కోరారు. నాయకులు రాములు, నాగభూషణం, శంకర్, రాజేశ్వర్, చిలుక రాజు, ఓదెలు, రాయమల్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా దుర్గామాత దర్శనం



జూలపల్లిలో పూజలు



కాల్వశ్రీరాంపూర్‌లో..



జూలపల్లి: అబ్బాపూర్‌లో..



ఓదెల: పొత్కపల్లిలో..



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్‌లో అన్నదానం

ఫెర్టిలైజర్‌సిటీ/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి/ఓదెల: దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మండపాల్లో కొలువైన అమ్మవారు బుధవారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండపాల్లో హోమం, కుంకుమ పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు పాడారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మల్క కొమురయ్య జన్మదిన వేడుకలు



పెద్దపల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య జన్మదిన వేడుకలు బుధవారం పెద్దపల్లిలో బీజేపీ నాయకులు నిర్వహించారు. పెద్దపల్లి బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందించారు. నాయకులు కావేటి రాజగోపాల్, పూరెల్ల రాజేశం, బైరెడ్డి సాగర్, మొగిలి, సచిన్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

ధర్మారం: మల్క కొమురయ్య పుట్టినరోజును పురస్కరించుకుని పార్టీ మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆలయంలో పూజలు చేశారు. మండలంలోని చామనపల్లిలోని హన్మాన్ ఆలయంలో పూజారి సత్యనారాయణ పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు సత్యం, రాజు, రాజేశం పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో అపరిశుభ్రత ఉండొద్దు



చదును చేస్తున్న సిబ్బంది

సుల్తానాబాద్: శ్మశాన వాటికలో అపరిశుభ్రత ఉండొద్దని మున్సిపల్ కమిషనర్ రమేశ్ సూచించారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులో హిందూ శ్మశాన వాటికలు అపరిశుభ్రంగా ఉండగా బుధవారం ట్రాక్టర్ ద్వారా చదును చేయించారు. రోడ్డుపైకి వచ్చిన పిచ్చిమొక్కలు రావడంతో వాటిని తొలగించారు. ఎలాంటి అసౌకర్యాలు ఉన్నా వెంటనే మున్సిపాలిటీకి సమాచారం అందించలని ఆయన కోరారు.